رئاسة الشؤون الدينية
بالمسجد الحرام والمسجد النبوي

తెలుగు | تلغو | فَضْلُ عَشْرِ ذِي الحِجَّةِ

# దిల్ హిజ్జహ్ మాసంలోని మొదటి పది దినముల ఘనత

మస్జిద్ అల్ హరామ్ మరియు మస్జిద్ అన్నబవీలలోని ధార్మిక వ్యవహారాల విభాగానికి చెందిన శాస్త్రీయ కమిటీ

فَضْلُ عَشْرِ ذِى الحِجَّةِ

# దిల్ హిజ్జహ్ మాసంలోని మొదటి పది దినముల ఘనత


اللَّجْنَةُ العِلْمِيَّةُ

بِرِئَاسَةِ الشُّؤُونِ الدِّينِيَّةِ بِالمَسْجِدِ الحَرَامِ وَالمَسْجِدِ النَّبَوِيِّ

మస్జిద్ అల్ హరామ్ మరియు మస్జిద్ అన్నబవీలలోని ధార్మిక వ్యవహారాల విభాగానికి చెందిన శాస్త్రీయ కమిటీ

بِسْمِ اللهِ الرَّحْمَنِ الرَّحِيمِ

## దిల్ హిజ్జహ్ మాసంలోని మొదటి పది దినముల ఘనత

### ముందుమాట

సకల స్తోత్రాలు సర్వలోకాల ప్రభువైన అల్లాహ్ కే శోభిస్తాయి. మరియు సర్వలోకాల కొరకు కారుణ్యంగా పంపబడిన ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంపై, ఆయన కుటుంబంపై, ఆయన సహచరులపై, అంతిమదినం వరకు ఆయన సున్నతులను మరియు ఆయన చూపిన సన్మార్గాన్ని అనుసరించే వారిపై శుభాలు మరియు శాంతి కురియుగాక! అమ్మా బాద్:

ఇది ఒక సంక్షిప్తమైన సందేశం, దిల్ హిజ్జహ్ మాసంలోని మొదటి పది దినముల ఘనత గురించి ప్రతి ముస్లిం తెలుసుకోవలసిన ముఖ్యమైన విషయాలను ఇందులో పొందుపరిచాము. ఈ సందేశమును హరమైన్ షరీఫైన్ సందర్శకుల కోసం మరియు సందర్శకురాళ్ళ కోసం మేము సేకరించాము; తద్వారా వారు తమ ధార్మిక విషయాలలో సరైన అవగాహన కలిగి ఉంటారు మరియు (పొరపాట్లు, తప్పులు చేయకుండా) జాగ్రత్త పడతారు. అత్యంత దయామయుడు, కరుణాప్రదాత అయిన అల్లాహ్ ఈ సందేశాన్ని ఉపయోగకరంగా చేయాలని,

దీనిని సత్కార్యంగా మరియు కేవలం ఆయన కోసమే స్వచ్ఛంగా తయారు చేయబడినదిగా చేయాలని మేము ప్రార్థిస్తున్నాము; ఆయనే అత్యుత్తమంగా అభ్యర్థించదగినవాడు, అత్యంత కరుణాప్రదాత.

వివిధ భాషలలో

ఇస్లామీయ సాహిత్య సేవా సంఘం యొక్క శాస్త్రీయ కమిటీ

## దిల్ హిజ్జహ్ మాసపు మొదటి పది దినముల ఘనతలు:

దిల్ హిజ్జహ్ మొదటి పది రోజులు మరియు వీటి ఘనత ఎంతో విస్తారమైనది, అల్లాహ్ తన పవిత్ర గ్రంథంలో మరియు ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తన సున్నతు లలో దీని ఘనతను వివరించారు. అల్లాహ్ తన పవిత్ర గ్రంథంలో ఈ దినములపై ప్రమాణం చేసినాడు:

﴿وَٱلۡفَجۡرِ ۝١ وَلَيَالٍ عَشۡرٖ ۝٢﴾

{ప్రాంతః కాలం సాక్షిగా! పది రాత్రుల సాక్షిగా! [అల్ ఫజ్ర్: 1-2]

ఇవి 'దిల్ హిజ్జహ్ మాసపు మొదటి పది దినాలు' అని ఇబ్న్ అబ్బాస్, ఇబ్న్ జుబైర్, ముజాహిద్, ఇబ్న్ కతీర్, ఇబ్న్ ఖయ్యిమ్ మరియు కొందరు సలఫ్ మరియు ఖలఫ్ తెలిపారు.[1]

ఇవి అల్లాహ్ మార్గంలో చేసే జిహాద్ కంటే కూడా సత్కార్యాలు చేయుట కొరకు అత్యుత్తమమైన రోజులు; అబ్దుల్లాహ్ ఇబ్న్ అబ్బాస్ రదియల్లాహు అన్హుమా ఉల్లేఖన ప్రకారం ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ ఇలా ప్రవచించారు:

«مَا مِنْ أَيَّامٍ الْعَمَلُ الصَّالِحُ فِيهِنَّ أَحَبُّ إِلَى اللَّهِ مِنْ هَذِهِ الْأَيَّامِ الْعَشَرِ»، قَالُوا: يَا رَسُولَ اللَّهِ! وَلا الْجِهَادُ فِي سَبِيلِ اللَّهِ؟ فَقَالَ رَسُولُ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ: «وَلا الْجِهَادُ فِي سَبِيلِ اللَّهِ، إِلَّا رَجُلٌ خَرَجَ بِنَفْسِهِ وَمَالِهِ فَلَمْ يَرْجِعْ مِنْ ذَلِكَ بِشَيْءٍ».

---

[1] తఫ్సీర్ ఇబ్నె కసీర్ (4/106) మరియు జాదుల్ మఆద్ (1/56).

"ఈ దినములలో చేసే సత్కార్యాలు (అంటే దిల్ హిజ్జహ్ నెల మొదటి పది దినములలో చేసే సత్కార్యాలు) మిగతా దినములన్నింటిలో చేసే సత్కార్యాల కంటే కూడా అల్లాహ్'కు అత్యంత ప్రియమైనవి." అపుడు వారు ఇలా ప్రశ్నించినారు: "ఓ ప్రవక్తా (సల్లల్లాహు అలైహి వసల్లం)! అల్లాహ్ మార్గములో చేసే జిహాదు (ధర్మయుద్ధం) కంటే కూడా గొప్పవా?" దానికి ఆయన "అవును, అల్లాహ్ మార్గములో చేసే జిహాదు కూడా (ఈ పది దినములలో చేసే సత్కార్యాల కంటే) గొప్పది కాదు; అయితే తన ప్రాణాన్ని, తన సంపదను వెంట తీసుకుని జిహాదు (ధర్మయుద్ధం) కొరకు వెళ్ళి, ఆ రెండింటిలో ఏ ఒక్క దానితోనూ వెనుకకు తిరిగి రాని వాని జిహాదు తప్ప" అన్నారు.[1]

## దిల్ హిజ్జహ్ మాసపు మొదటి పది దినములలో చేసే సత్కార్యాల ప్రాముఖ్యతలు:

1. హజ్ మరియు ఉమ్రహ్ ల ఆచరణలు, ఇవి ఈ పది దినములలో చేసే అత్యుత్తమమైన ఆచరణలలో ఒకటి; ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు:

«مَن حَجَّ هَذَا الْبَيْتِ فَلَمْ يَرْفُثْ وَلَمْ يَفْسُقْ رَجَعَ كَيَوْمِ وَلَدَتْهُ أُمُّهُ».

"ఎవరైతే ఈ గృహం యొక్క హజ్ చేస్తారో, అశ్లీల పనులకు

[1] దీనిని బుఖారీ మరియు తిర్మిదీ ఉల్లేఖించారు మరియు పదాలు తిర్మిదీవి.

మరియు పాపకార్యాలకు దూరంగా ఉంటూ (హజ్) పూర్తి చేస్తారో, అతను తన తల్లి ప్రసవించిన రోజు మాదిరిగా (అతి పవిత్రంగా) మరలుతాడు." ముస్లిం గ్రంథంలోని ఈ హదీథు పదాలు ఇలా ఉన్నాయి.

«مَن أَتَى هَذَا الْبَيْتِ فَلَمْ يَرْفُثْ وَلَمْ يَفْسُقْ؛ رَجَعَ كَيَوْمٍ وَلَدَتْهُ أُمُّهُ».

"ఎవరైతే ఈ గృహాన్ని (కాబాను) సందర్శించి, అశ్లీల పనులకు మరియు పాపకార్యాలకు దూరంగా ఉంటూ తిరిగి వస్తారో, అతను తన తల్లి ప్రసవించిన రోజు మాదిరిగా (అతి పవిత్రంగా) మరలుతాడు[1]."

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనం: (ఈ పవిత్ర కాబాగృహాన్ని సందర్శించేవారు) హజ్ మరియు ఉమ్రహ్ (పుణ్యాలు) రెండింటినీ పొందుతారు మరియు అల్లాహ్ కే సకల స్తుతులు.

ఇంకా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించినారు:

«الْعُمْرَةُ إِلَى الْعُمْرَةِ كَفَّارَةٌ لِمَا بَيْنَهُمَا، وَالْحَجُّ الْمَبْرُورُ لَيْسَ لَهُ جَزَاءٌ إِلَّا الْجَنَّةُ».

ఒక ఉమ్రహ్ తర్వాత మరొక ఉమ్రహ్ చేయడమనేది వాటి మధ్య జరిగిన పాపాలన్నింటికీ పరిహారం అవుతుంది. మబ్రూర్ (ఆమోద ముద్రపడిన) హజ్ కు ప్రతిఫలం స్వర్గం తప్ప మరేమి కాదు.[2]

---

[1] దీనిని అల్ బుఖారీ మరియు ముస్లిం ఉల్లేఖించారు.

[2] దీనిని అల్ బుఖారీ మరియు ముస్లిం ఉల్లేఖించారు.

2. మొత్తం తొమ్మిది దినముల ఉపవాసాలు లేదా అందులో సాధ్యమైనన్ని ఎక్కువ దినాల ఉపవాసాలు; దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు:

«مَا مِنْ أَيَّامٍ الْعَمَلُ الصَّالِحُ فِيهِنَّ أَحَبُّ إِلَى اللَّهِ مِنْ هَذِهِ الْأَيَّامِ الْعَشَرِ».

మిగతా రోజుల్లో చేసే సత్కార్యాల కంటే ఈ రోజుల్లో (దిల్ హిజ్జహ్ మొదటి పదిరోజుల్లో) చేసే సత్కార్యాలు అల్లాహ్ కు అత్యంత ప్రీతిపాత్రమైనవి. ఉపవాసం అత్యంత గొప్ప సత్కార్యాలలో ఒకటి. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం దీనిని ఎంతో ప్రోత్సహించారు మరియు ప్రేరేపించారు, అందులో భాగంగా ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు:

«مَا مِنْ عَبْدٍ يَصُومُ يَوْمًا فِي سَبِيلِ اللَّهِ إِلَّا بَاعَدَ اللَّهُ بِذَلِكَ الْيَوْمِ وَجْهَهُ عَنِ النَّارِ سَبْعِينَ خَرِيفًا».

"ఏ దాసుడైతే అల్లాహ్ మార్గంలో ఒక దినము ఉపవాసం ఉంటాడో, అల్లాహ్ ఆ ఒక్క దినపు ఉపవాసానికి బదులుగా అతని ముఖాన్ని నరకాగ్ని నుండి డెబ్భై శరదృతువులంత (సంవత్సరాలంత) దూరానికి నెట్టివేస్తాడు."[1].

3. నహర్ దినం మరియు తష్రీక్ దినాలలో జంతు బలి ఇచ్చుట (ఉద్'హియహ్, ఖుర్బానీ)ను షరియత్ అనుమతించినది

[1] దీనిని అల్ బుఖారీ మరియు ముస్లిం ఉల్లేఖించారు.

**మరియు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనం:**

«ضَحَّى بِكَبْشَيْنِ أَمْلَحَيْنِ، أَقْرَنَيْنِ، ذَبَحَهُمَا بِيَدِهِ، وَسَمَّى وَكَبَّرَ وَوَضَعَ رِجْلَهُ عَلَى صِفَاحِهِمَا».

రెండు నల్లటి మచ్చలు గల తెల్లగా ఉన్న కొమ్ములు తిరిగిన గొర్రె పోతులను తన చేతితో జిబహ్ చేశారు, జిబహ్ చేసేటప్పుడు 'బిస్మిల్లాహ్ అల్లాహు అక్బర్' అని పలుకుతూ, తన కాలు దాని ప్రక్కపై పెట్టారు.[1]

**ఆయిషా రదియల్లాహు అన్హా ఉల్లేఖన, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికారు:**

«مَا عَمِلَ ابْنُ آدَمَ مِنْ عَمَلٍ يَوْمَ النَّحْرِ أَحَبُّ إِلَى اللَّهِ مِنْ إِهْرَاقِ الدَّمِ، وَإِنَّهُ لَيُؤْتَى يَوْمَ الْقِيَامَةِ بِقُرُونِهَا وَأَشْعَارِهَا وَأَظْلافِهَا، وَإِنَّ الدَّمَ لَيَقَعُ مِنَ اللَّهِ بِمَكَانٍ قَبْلَ أَنْ يَقَعَ فِي الْأَرْضِ، فَطَيِّبُوا بِهَا نَفْسًا».

నహర్ దినాన ఆదమ్ సంతతి చేసే పనులలో అల్లాహ్ కు అతి ప్రీతికరమైనది ఖుర్బానీ రక్తస్రావం. ప్రళయదినాన ఆ జంతువుల కొమ్ములు, రోమాలు, గోర్లు తీసుకు రాబడతాయి. రక్తం భూమిపై పడక ముందే అది అల్లాహ్ వద్ద ప్రీతిపాత్రమైన స్థలంలో పడుతుంది. కాబట్టి మీరు ఆ పనిని సంతోషంగా చేయండి.[2]

**దిల్ హిజ్జహ్ పది రోజులు ప్రారంభమైనప్పుడు, ఎవరు ఖుర్బానీ**

---

[1] దీనిని అల్ బుఖారీ మరియు ముస్లిం ఉల్లేఖించారు.

[2] దీనిని తిర్మిదీ ఉల్లేఖించారు.

చేయదలచుకున్నారో వారు తమ జుట్టును మరియు చర్మాన్ని తీసే పనులను ఆపివేయాలి. ఎందుకంటే ఉమ్ము సలమా రదియల్లాహు అన్హా ద్వారా ప్రసిద్ధమైన హదీథులో ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా పెలవిచ్చారు:

«إِذَا رَأَيْتُمْ هِلَالَ ذِي الْحِجَّةِ وَأَرَادَ أَحَدُكُمْ أَنْ يُضَحِّيَ؛ فَلْيُمْسِكْ عَنْ شَعْرِهِ وَأَظْفَارِهِ».

దిల్ హిజ్జహ్ నెలవంక చూసిన తరువాత మీలో ఎవరు ఖుర్బానీ చేయాలని సంకల్పించుకున్నారో, అతను తన వెంట్రుకలు మరియు గోర్లు కత్తిరించకూడదు. వేరే పదాలలో ఇలా ఉన్నది:

«... فَلَا يَأْخُذَنَّ مِنْ شَعْرِهِ وَلَا مِنْ أَظْفَارِهِ شَيْئًا حَتَّى يُضَحِّيَ».

జంతువు ఖుర్బానీ చేసేంత వరకు తన వెంట్రుకలు మరియు గోర్లు కత్తిరించకూడదు.[1]

4. ఈ పది రోజులలో మరియు తష్రీక్ రోజులలో తక్బీర్, తహ్లీల్ మరియు అద్'కార్ ఎక్కువగా చేయవలెను; అబ్దుల్లాహ్ ఇబ్న్ ఉమర్ రదియల్లాహు అన్హుమా ఉల్లేఖించిన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హదీథులో ఇలా ఉన్నది:

«مَا مِنْ أَيَّامٍ أَعْظَمَ عِندَ اللَّهِ وَلَا أَحَبُّ إِلَيْهِ مِنَ الْعَمَلِ فِيهِنَّ مِنْ هَذِهِ الْأَيَّامِ الْعَشَرِ، فَأَكْثِرُوا فِيهِنَّ: مِنَ التَّهْلِيلِ، وَالتَّكْبِيرِ، وَالتَّحْمِيدِ».

ఈ పది దినాలలో చేసే సత్కార్యాలు అల్లాహ్ కు అత్యంత ప్రీతికర

[1] దీనిని ముస్లిం ఉల్లేఖించారు.

మైనవి మరియు గొప్పవైనవి. కనుక ఈ రోజుల్లో ఎక్కువగా తహ్లీల్ (లా ఇలాహ ఇల్లల్లాహ్), తక్బీర్ (అల్లాహు అక్బర్), తహ్మీద్ (అల్ హమ్'దులిల్లాహ్) చేయండి[1]. తక్బీర్ ఈ క్రింది పేర్కొన్నట్లు రెండు విధాలుగా విభజించబడింది:

మొదటి రకం: తక్బీర్ ముత్లక్, ఇది నమాజుల తర్వాత మాత్రమే కాకుండా, ప్రతి సమయంలో చేయవలసిన తక్బీర్. ఈదుల్ అద్హాలో తక్బీర్ ముత్లక్ దిల్ హిజ్జహ్ మొదటి పది దినాల నుండి తష్రీక్ చివరి దినం వరకు చేయవలసి ఉంటుంది: రాత్రింబవళ్ళు, ప్రయాణం, మార్కెట్లు, మస్జిద్‌లు, ఇళ్ళు, ఇంకా అల్లాహ్ ను స్మరించగలిగే ప్రతి చోటా, ప్రతి సమయంలో.

రెండవ రకం: తక్బీర్ ముఖయ్యద్: ఇది ప్రత్యేకంగా ఈదుల్ అద్హా సమయంలో నమాజుల తర్వాత చేయబడుతుంది. దీని సమయం మరియు విధానం క్రింది విధంగా ఉంటుంది:

మొదటిది: హజ్ చేయనివారి కొరకు తక్బీర్ ముఖయ్యద్ అరఫా రోజు ఫజ్ర్ నమాజు తర్వాత ప్రారంభమవుతుంది మరియు తష్రీఖ్ రోజులలో మూడవ రోజు అస్ర్ నమాజు తరువాత ముగుస్తుంది. హజ్ యాత్రికుడి కొరకు తక్బీర్ ముఖయ్యద్ హజ్ లో నహ్ర్ రోజు జుహ్ర్ నమాజు నుండి ప్రారంభమవుతుంది.

రెండవది: తక్బీర్ యొక్క విధానం: (అల్లాహు అక్బర్, అల్లాహు అక్బర్, లా ఇలాహ ఇల్లల్లాహు, వల్లాహు అక్బర్, అల్లాహు

[1] దీనిని అహ్మద్ ఉల్లేఖించారు.

అక్బర్ వలిల్లాహిల్ హమ్ద్)[1].

5. హజ్ చేయని వారు ఈద్ నమాజు చేయడంలో ఆసక్తి చూపడం, దాని కొరకు  ముందస్తుగా ఈద్గా వెళ్లడం, ఖుత్బా వినడం; ఎందుకంటే అవి ఇస్లాం యొక్క ఉన్నత శిఖరాలు; దాని గొప్పతనం కారణంగా, స్త్రీలు, కన్యలైనా మరియు బహిష్టు స్థితిలో ఉన్నవారైనా కూడా ఈద్ నమాజుకు వెళ్లమని ఆదేశించబడ్డారు; దీని ఉమ్ము అతియ్య రదియల్లాహు అన్హా ఉల్లేఖిస్తూ ఇలా తెలిపినారు:

«كُنَّا نُؤْمَرُ أَنْ نَخْرُجَ يَوْمَ الْعِيدِ حَتَّى نُخْرِجَ الْبِكْرَ مِنْ خِدْرِهَا، حَتَّى نُخْرِجَ الْحُيَّضَ فَيَكُنَّ خَلْفَ النَّاسِ، فَيُكَبِّرْنَ بِتَكْبِيرِهِمْ، وَيَدْعُونَ بِدُعَائِهِمْ، وَيَرْجُونَ بَرَكَةَ ذَلِكَ الْيَوْمِ وَطَهَارَتِهِ».

మేము ఈద్ రోజున బయలుదేరాలని ఆజ్ఞాపించబడేవాళ్ళము, ఇంత వరకు ఇంట్లోనే ఉంటున్న కన్యలను కూడా తీసుకుని బయలుదేరే వాళ్ళం. బహిష్టు స్థితిలో ఉన్నవారు కూడా వెనుక ఉండేవారు, వారు తక్బీర్ చేసే సమయంలో తక్బీర్ చేసేవారు, వారు దుఆ చేసే సమయంలో దుఆ చేసేవారు, ఆ దినం యొక్క శుభం మరియు శుద్ధతను ఆశించేవారు. వేరే పదాలలో:

«وَأَمَرَ الْحُيَّضَ أَنْ يَعْتَزِلْنَ مُصَلَّى الْمُسْلِمِينَ».

[1] చూడండి: ఇబ్నె ఖుదామ యొక్క అల్ ముఘ్నీ (3/290), మరియు అల్ షరహ్ అల్ కబీర్ మఅల్ ముక్నిఅ్ వల్ ఇన్సాఫ్ (5/380).

బహిష్టు స్థితిలో ఉన్న వారిని ముస్లింల పంక్తుల నుండి వేరుగా ఉండమని ఆదేశించారు.[1]

6. సత్కార్యాలు అధికంగా చేయడం, అదనపు ఆరాధనలలో నమాజులు, సదఖా, ఖుర్ఆన్ పఠనం, మంచిపనులు చేయమని ఆదేశించడం మరియు చెడుపనుల నుండి నిరోధించడం, ఇరుగుపొరుగు వారితో సత్సంబంధాలు కలిగి ఉండటం, బంధువులతో సంబంధాలను కొనసాగించడం మరియు ఇతర సత్కార్యాలు చేయడం. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క సాధారణ ఆదేశం ప్రకారం:

«مَا مِنْ أَيَّامٍ الْعَمَلُ الصَّالِحُ فِيهِنَّ أَحَبُّ إِلَى اللَّهِ مِنْ هَذِهِ الْأَيَّامِ الْعَشْرِ»، قَالُوا: يَا رَسُولَ اللَّهِ! وَلَا الْجِهَادُ فِي سَبِيلِ اللَّهِ؟ فَقَالَ رَسُولُ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ : «وَلَا الْجِهَادُ فِي سَبِيلِ اللَّهِ، إِلَّا رَجُلٌ خَرَجَ بِنَفْسِهِ وَمَالِهِ فَلَمْ يَرْجِعْ مِنْ ذَلِكَ بِشَيْءٍ».

ఈ దినాలలో చేసే సత్కార్యాలు (దిల్ హిజ్జహ్ నెల మొదటి పది దినాలలో చేసే సత్కార్యాలు) మిగతా దినాలలో చేసే సత్కార్యాల కంటే కూడా అల్లాహ్'కు అత్యంత ప్రియమైనవి." (వింటున్న) వారు ఇలా ప్రశ్నించినారు: "ఓ ప్రవక్తా సల్లల్లాహు అలైహి వసల్లం! అల్లాహ్ మార్గంలో చేసే జిహాదు కంటే కూడా గొప్పవా?" దానికి ఆయన "అవును, అల్లాహ్ మార్గంలో చేసే జిహాదు కూడా (ఈ పది దినాలలో చేసే సత్కార్యాల కంటే) గొప్పది కాదు;

[1] దీనిని అల్ బుఖారీ మరియు ముస్లిం ఉల్లేఖించారు.

అయితే తన ప్రాణాన్ని, తన సంపదను వెంట తీసుకుని జిహాదు కొరకు వెళ్ళి, ఆ రెండింటిలో ఏ ఒక్క దానితోనూ వెనుకకు తిరిగి రాని వాని జిహాదు తప్ప" అన్నారు.[1]

మరియు అల్లాహ్ తో ప్రార్థన ఏమిటంటే ఆయన మనకు నేర్పిన దానితో మాకు లాభం కలిగించుగాక మరియు మాకు లాభదాయకమైన దాన్ని నేర్పుగాక. నిశ్చయంగా అల్లాహ్ గొప్ప క్షమాశీలుడు, గౌరవప్రదుడు. మరియు అల్లాహ్ మన ప్రవక్త ముహమ్మద్ పై, ఆయన కుటుంబముపై శుభాలను, శాంతిని విస్తృతంగా కురిపించుగాక.

---

[1] దీన్ని అల్ బుఖారీ, తిర్మిదీ ఉల్లేఖించారు. మరియు పదాలు తిర్మిదీవి.

# విషయసూచిక

దిల్ హిజ్జహ్ మాసంలోని మొదటి పది దినముల ఘనత........... 2
ముందుమాట ................................................................ 2
దిల్ హిజ్జహ్ మాసపు మొదటి పది దినముల ఘనతలు:.......... 4
దిల్ హిజ్జహ్ మాసపు మొదటి పది దినములలో చేసే సత్కార్యాల ప్రాముఖ్యతలు: ............................................................ 5

***

te431v2.0 - 14/09/2026

رئاسة الشؤون الدينية
بالمسجد الحرام والمسجد النبوي

# رسالة الحرمين

## హరమైన్ మస్జిదుల సందేశము

పవిత్ర మస్జిద్ అల్ హరామ్ (మక్కా) మరియు
పవిత్ర మస్జిద్ అన్నబవీ (మదీనా)
సందర్శకుల కోసం అనేక భాషలలో అందించబడుతున్న
ఇస్లామీయ ధార్మిక మార్గదర్శక సమాచారం